# 10

# విశ్వాసపు జ్ఞానము (3:13-18)

మానవ జ్ఞానము అసాధారణమైన రూపములో వికాసం చెందుతున్న విషయమును గూర్చి ఆలోచించుము! శాస్త్రవేత్తలలో 90 శాతం, ఎవరైతే జీవించియున్నారో, జీవమును సాగించుచున్నారో ప్రపంచ జ్ఞానము ప్రతి పది సంవత్సరాలకు రెండింతలవుతున్నదని అంచనా వేసారు. ఒక్కసారి ఆగి మన జీవితములో సంభవించిన ఆధునికతను ఒక్కసారి చూస్తే జ్ఞానం అభివృద్ధి చెందుతున్న వేగమును విలువను మనం స్పష్టంగా చూడగలము. వాస్తవమునకు, కొంతమంది శాస్త్రజ్ఞులు వారు పరిశోధించిన, పెంపొందించిన జ్ఞానాన్ని నిలువచేయుటకు మేలైన మార్గాలను వెతుకుటలో తమ జీవితాన్ని వెచ్చిస్తున్నారు.

ఇప్పుడు సమస్య ఏమంటే, మానవుడు పెంపొందించిన జ్ఞానం అతడెంతో తెలివైన వాడని విశ్వాసాన్ని కలిగించింది. ఈ రకమైన ఆలోచన మనుష్యుని అహంకారిగా మరియు గర్విష్టునిగా చేయుచున్నది. జ్ఞానమును గూర్చి మనుష్యుడు కలిగియున్న ఈ ఆలోచననుండి అంతర్జాతీయ పరమాణు ఆయుధాల యుద్ధాలు, వృత్తిపరమైన ఈర్ష్యలు, కలహాలు ప్రతిచోట వ్యక్తిగత అసంతృప్తి మొదలగునవన్ని ప్రపంచములో బయలుదేరాయి. సృష్టికర్తకు బదులు సృష్టిని పూజించుటకు మనము ప్రోత్సహించబడ్డాము. ఇట్టిది తన జ్ఞానమును ప్రకటించుటకు తన జ్ఞానానికి సేవచేసుకుంటున్న మనుష్యునికి తప్పనిసరి అంతముగా తోచుచున్నది (రోమీయులకు 1:21, 22).

వాస్తవమేమంటే, "జ్ఞానము" మరియు "బుద్ధి" రెండు ఒక్కటి కావు, జ్ఞానము వాస్తవములను సేకరించుట అయితే, "బుద్ధి" అనునది, మనం సాధించిన లేదా కలిగియున్న జ్ఞానాన్ని ఉపయోగించగలిగే సామర్థ్యం. నేటి ప్రపంచములో మనకు ఉన్న గొప్ప సమస్య యేమిటంటే, మనం కలిగియున్న జ్ఞానం మన బుద్ధిని మించి ఉన్నట్టుగా కనబడుతుంది. సమాచారము, ఆయుధాలు, మరియు పరిజ్ఞానాన్ని మనం ఎలా దుర్వినియోగపరచుకుంటున్నామో, ఏవిధంగా వివరించగలము.

కాని ఇప్పుడు, యాకోబు ఒక క్రొత్త ఆలోచనతో మనలను ఎదుర్కొంటున్నాడు. కేవలం జ్ఞానము మరియు బుద్ధి మధ్య తేడా ఉండటమే కాదుకాని, రెండు రకాలైన జ్ఞానములు కలవు. యాకోబు పైనుండి వచ్చిన జ్ఞానమును (విశ్వాసపు జ్ఞానము) మరియు క్రిందనున్న జ్ఞానమును గూర్చి మాట్లాడెను. మన వాక్య భాగము 3:13-18లో యాకోబు రెండింటి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చూపాడు. దైవప్రేరేపితులైన రచయితలకు వ్యత్యాసాన్ని చూపడం సాధారణమైన అలవాటు: నీతిమంతుల జీవితమునకు మరియు దుష్టుల జీవితమునకు మధ్య వ్యత్యాసాన్ని కీర్తనలు 1 చూపుతుంది. శరీర క్రియలకు, మరియు ఆత్మఫలములకు మధ్య వ్యత్యాసాన్ని పౌలు చూపాడు. యేసు ఇరుకు మార్గమునకు మరియు విశాల మార్గానికి మధ్య, ఇసుక నేలపై నిర్మించబడిన ఇంటికిని బండపై నిర్మించబడ్డ ఇంటికిని మధ్య వ్యత్యాసాన్ని చూపారు. జీవితం యొక్క రెండు వైపులనుంచి ఆలోచన చేయబడినది. కానీ యాకోబు, సరియైన మార్గాన్ని ఎంచుకొని ఆ జీవితంలో తప్పుడు జ్ఞానాన్ని ప్రత్యక్షపరచుతున్న వారిని

గూర్చి మాట్లాడుచున్నాడు.

## జ్ఞానవంతుడు (3:13)

యాకోబు అడిగిన ప్రశ్న, "మీలో జ్ఞాన వివేకములు గలవాడెవడు? ..." (3:13ఎ), అనునది మనందరము సమాధానము చెప్పగల ప్రశ్న. దేవుని ప్రజలుగల ప్రతి సమాజములో అవసరతలో ఉన్నవారు ఒక వ్యక్తి దగ్గరకు వెళ్ళడం జరుగుతుంది. అతడు జ్ఞానవంతుడైనప్పటికి, అతని జ్ఞానమును బట్టి కాక, జ్ఞాన వివేకము గలవాడైనందున అతని దగ్గరకు వెళ్ళుతారు. ఈ ప్రశ్నకు సమాధానము చెప్పవచ్చును అని యాకోబుకు తెలుసును గనుక ఈ ప్రశ్నను అడిగెను. స్ప్రింగ్‌డెల్ ఆర్కన్‌సాస్ నందు నేను హాజరగుచున్న సంఘము సుమారు 12 సంవత్సరాలకు ఆరుగురు యువకులను పూర్తి సమయం సువార్తికులుగా చేయుటకు సహాయం చేసింది. నా అభిప్రాయము ప్రకారం, ఈర్ష్య కలిగించునట్టి ఈ రికార్డును సాధించుటకు మూలకారకుడు ఒకే ఒక వ్యక్తి – జేమ్స్ ఎల్. నీల్. సుమారు 60 సంవత్సరములుగా సహోదరుడు నీల్ ఈ సంఘానికి పెద్దగా వ్యవహరించాడు. ఈయన వద్ద కొంతమంది యువకులు ఉండేవారు, వారు వాక్యములను కంఠస్థం చేస్తూ, ప్రార్థనలను నడిపించుచూ, భక్తి సంబంధమైన మాటలు చెప్పుచుండేవారు; మరియు ఆయన వారికి డజను కంటే ఎక్కువ విధాలుగా ప్రోత్సహించేవాడు. అనేక తరాలలో ప్రజలు జ్ఞానము వివేకము గలవారి కొరకు ఎదురుచూచారు.

జ్ఞానము వివేకము కలిగిన వ్యక్తికి చిహ్నం, "యోగ్యమైన ప్రవర్తన" మరియు "జ్ఞానముతో కూడిన సాత్వికముగల క్రియలు" (3:13బి). వేరొక మాటలో చెప్పాలంటే, పైనుండి వచ్చిన జ్ఞానము కలిగిన వ్యక్తి తన జ్ఞానమును గూర్చి ఎప్పుడూ చెప్పడు. కానీ అది అతడు మాట్లాడు, విను, అర్థం చేసుకొను విధానంలో కనబడుచున్నది. క్రిస్మస్ చిత్రాలలో ఎప్పుడూ యిష్టమైన చిత్రము ఏమనగా, జిమ్మి స్టీవార్ట్ నటించిన *"ఇటీజ్ ఏ వండర్‌ఫుల్ లైఫ్."* ఇది ఏ రకము కానీ, ఏ పట్టణానికి కానీ, ఏ విధానమైన వ్యాపారము చేయని, ఎవరిలాగైనా ఉండగల వ్యక్తి కథ. ప్రతిసారీ తాను చేస్తున్న దానిని వదలి తాను ఎవరో ఒకడగుటకు అవకాశం వచ్చినప్పుడల్లా ఎవరో ఒకరు అతని యొక్క అవసరమును కలిగియుండిరి. ఆ అవసరాలు భూమికంపించేటంతవి కావు, అవన్నీ అతను చేయగలిగేవి. ఆ విధంగా సినిమా సాగుతున్నకొలది, అందరు ఎవరో ఒకరవుతారు కానీ అతను మాత్రమే అట్టే ఉంటాడు. ఆయన చేయకలిగిన చిన్నవాటి వెనుక ఆయన ఎప్పుడూ దాగియుండి, తన జీవితం విలువలేనిదని ఒప్పుకొంటాడు. ఆయన లేకుండా తానున్న సమాజము ఏమైయుండేదో తెలపడానికి దూత ప్రత్యక్షమైనప్పుడు ఆయన ఆ స్థితిని చూచి ఆత్మహత్య చేసుకొనే స్థాయికి చేరుకున్నాడు. గ్రాఫిక్ ఉదాహరణలో, ఎటువంటి డాంబికము లేకుండా అతడు చేసిన ప్రేమ పూరితమైన పనులతో సమస్త సమాజాన్ని ఎలా మార్చగలమో, లేదా విప్లవాన్ని తేగలమో స్పష్టం చేయబడింది. ఎలా ఒక మనిషికి అతడు చేసిన పనులు అనేకుల జీవితాలను ఫలవంతం ఎవరూ ప్రాధాన్యం ఈయక పోయినప్పటికి ప్రభావితం చేయగలవు! అలాంటి దానినే యాకోబు మాట్లాడుచున్నాడు. ఆయన ప్రయోగ యోగ్యమైన ఒక మార్గములో మనలందరిని మనదైనందిక జీవితాలలో విశ్వాసపు జ్ఞానమును ఉపయోగించమని అర్థించెను.

## భూసంబంధమైన జ్ఞానము (3:14-16)

ఇంతకమునుపు చెప్పినట్టు, యాకోబు భూసంబంధమైన జ్ఞానాన్ని కనపరచుచున్న తన "సహోదరులను" గూర్చి చింత కలిగినవాడైయున్నాడు. "ప్రాపంచిక జ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారని ఎలా చెప్పగలవు? అని ఎవరైనా అడుగవచ్చును." అందుకు యాకోబు యిలా చెప్పెను, "అయితే మీ హృదయములలో సహింపనలవికాని మత్సరమును వివాదమును ఉంచుకొనినవారైతే ..." (3:14). సత్యము యొక్క శస్త్రవైద్యుడి కత్తిని ఉపయోగిస్తూ, యాకోబు సరిగ్గా మూల విషయమును కత్తిరించాడు. ప్రాపంచిక జ్ఞానం దానికదే కనపరచుకొనును. మత్సరమును వివాదములు దైవభక్తి కలిగిన జీవితముల ఫలములు కావు. వాస్తవానికి అవి భూసంబంధమైనవి, వాక్యానుసారముకానివి, మరియు అపవాది సంబంధమైనవి. విరిగి నలిగిన హృదయము ఒక్కటే ఈ దుష్ట క్రియలనుండి తప్పించుకొను మార్గమని యాకోబు చెప్పెను. దేవుడు కుంటిసాకులను ఒప్పుకొనడు, "నేను ఉండేది అలానే; మీరు అంగీకరించవచ్చు లేక విడిచిపెట్టవచ్చు" లేక "నేను నిజముగా మూర్ఖుడను కాను లేక సంకటములో ఉన్నవాడను కాను; నేను నిర్మొహమాటము లేకుండ, నిష్కపటముగా మాట్లాడుదును" అని మనము చెప్పితే దేవుడు వినువాడు కాడు. మనము మన జీవితములోని తప్పును ఒప్పుకోనంతవరకు మనము ఈ ప్రాపంచిక జ్ఞానముచే మోసపోతుంటాము. దేవుని జ్ఞానం కార్యసిద్ధియగుచున్నప్పుడు దేవుడు మహిమపరచబడాలనే కోరికగల వినయ భావం వ్యాపించును.

ఈ ప్రపంచ విషయ జ్ఞానము దుఃఖభరితమైన ప్రతిఫలమునకు దారి తీయును: "ఏలయనగా, మత్సరమును వివాదమును ఎక్కడ ఉండునో అక్కడ అల్లరియు ప్రతి నీచ కార్యమును ఉండును" (3:16). విషయ జ్ఞానము ప్రజలను ఒక్కటిగా చేర్చుటకు బదులు అది ప్రజలను వేరుచేయును. సంవత్సరాలుగా, మానవ జాతి మానవ బుద్ధి శక్తిని నిరూపించింది. పెరుగుతున్న తంత్ర జ్ఞానము పరిశోధనలతో మనుష్య జాతి చురుకుగా ముందుకు సాగుతోంది. ప్రపంచంలోని సాంఘిక, ఆర్థిక మరియు రాజకీయ పరిస్థితులవైపు సాధారణమైన చూపు సారించిన లోక సంబంధమైన జ్ఞానము వివేకము ఎక్కువగా కావలసియున్నవని మనము ఒప్పుకొనునట్టు చేయును. సంతోషించదగిన విషయం ఏమిటంటే లోకసంబంధమైన జ్ఞానానికి ప్రత్యామ్నాయము మనకు అందుబాటులో ఉంది.

## విశ్వాస సంబంధమైన జ్ఞానము (3:17, 18)

ఏ సందేహము లేకుండా, శ్రేష్ఠమైన జ్ఞానము దేవుని యొద్దనుండి వచ్చునని చెప్పగలము. దేవుడు జ్ఞానమును ఇస్తాడని (1:5) యాకోబు ఇంతకు క్రితమే చెప్పెను. అట్టి జ్ఞానాన్ని మనము వినయముతో మరియు కృతజ్ఞతతో స్వీకరించవలెను.

పైనుండి వచ్చు జ్ఞానాన్ని మనం గుర్తించులాగున యాకోబు దీనిని ఏడు లక్షణములచే చిత్రీకరించెను.

*పవిత్రమైనది.* మనం సేవించు దేవుడు "పవిత్రమైన" దేవుడు, మరియు ఆయనిచ్చు జ్ఞానము చెడు అన్నది మిళితంకానిది. విశ్వాస సంబంధమైన జ్ఞానము కలిగిన వ్యక్తి ఎవరనగా స్వార్థ చింతన, స్వార్థ లక్ష్యము లేనివాడు. అతని ప్రవర్తన వెనుక ఎటువంటి అవినీతితో కూడిన ఉద్దేశమును పొంచియుండదు.

*సమాధానకరమైనది.* విశ్వాస సంబంధమైన జ్ఞానము మంచి సంబంధములను ఫలించు

జ్ఞానమై అది ఒకరినొకరితో సమీపముగా తెచ్చి కలుపును. విశ్వాస సంబంధమైన జ్ఞానం ఒకని ప్రేమించే హృదయమును, శాంత స్వభావమునకు కారణమగును. దేవుని యొద్దనుండి వచ్చు జ్ఞానము ఒక వ్యక్తిని "గొడవలు పెట్టుటకు" లేదా అవసరము లేని వివాదములలో ఆనందించుటకు అనుమతించదు.

*మృదువైనది.* ఈ పదము చాలా కష్టమైనది. ఎందుకంటే, గ్రీకులో ఈ పదమునకు సరిపడు ఇంగ్లీషు పదము లేదు. కార్ల్ సాండ్‌బర్గ్ అనువాదు అబ్రాహాము లింకన్‌ను, "మెత్తని స్టీల్" అని వర్ణించాడు. బహుశ ఇది "మృదువైన" అను పదానికి సరియైన అర్థమిచ్చు మంచి వర్ణనైయుండవచ్చును. యోహాను 8లో వ్యభిచారము చేత పట్టబడిన స్త్రీని చూసినప్పుడు, ఆమెకు క్షమాపణ అందించినప్పుడు యేసు ప్రదర్శించిన స్వభావము ఇదే అయియున్నది.

*విధేయత.* ఒకరు అన్ని రకాల విధేయతను ప్రస్తావించ వచ్చు. కానీ యాకోబుకు కలిగిన అర్థము కలిగియుండరు. అది ఉపయోగించబడిన ఉద్దేశముతో ఆ పదాన్ని మనం స్వీకరిస్తే నిజంగా తెలివైన వ్యక్తి ఎల్లప్పుడు సిద్ధంగా ఉండి మరియు దేవునిని అంగీకరించ గల మనస్సుగల వాడైయుండును.

*కనికరము మరియు మంచి ఫలములతో నిండుకొనునది.* ఈ రెండు పదాలు ఒకదానితో ఒకటి కలిసిపోయి, 16వ వచనములోని "ప్రతి నీచకార్యమును" అనుదానికి వ్యతిరేకముగా కనబడును. "కనికరము" అను పదానికి అక్షరార్థము కష్టాలలో ఉన్నవారిపై కనికరము చూపుట, ఇది "మంచి ఫలములతో" కూడినది. ఎందుకంటే, క్రైస్తవుని కనికరము ఎల్లప్పుడు కేవలం ఉద్వేగ భరితమైనది కాదు. క్రైస్తవుడు అవసరములో ఉన్న వ్యక్తికి సహాయపడునంతవరకు తాను కనికరము కలిగియున్నాడని చెప్పరాదు.

*నిష్పక్షపాతమైనది.* మరల, తర్జుమా చేయుటకు ఇదొక కష్టమైన పదము. ఎందుకంటే, గ్రీకు క్రొత్త నిబంధనలో ఇక్కడొక్క చోట మాత్రమే ఈ పదము ఉపయోగించబడింది. అనేక వ్యాఖ్యానకర్తలు, "చివరిదియైన" అని తర్జుమా చేయడం బాగుండునని అంటారు. విశ్వాస జ్ఞానము దాని స్వభావములో నిశ్చలమైనది మరియు దాని క్రియలలోను మరియు నమ్మకములోను ఏకరీతిగా ఉన్నట్లు చూపించుకొనును.

*చిత్తశుద్ధిగలది.* నిజమైన జ్ఞానము అనునది నిజాయితీగలది మరియు అది ఏమైయుండదో ఉన్నట్టుగా నటించదు. ఇతరులతో మనకున్న సంబంధములో మనము నిజాయితీగలిగి యుండవలెను, మోసము యొక్క సూచన లేకుండా, వాస్తవాలను దాచకుండ యుండవలెను. నీ స్వలాభముకొరకు నటించకూడదని విశ్వాసపు జ్ఞానము చెప్పుచున్నది.

## ముగింపు

రాజ్యవ్యాప్తి కొరకు సత్య ప్రకటన ఎంత ప్రాముఖ్యమైనదో క్రైస్తవుని ఆత్మీయ జీవితం అంతే ప్రాముఖ్యమైనది. అందుకే యాకోబు, "నీతి ఫలము సమాధానము చేయువారికి సమాధానమందు విత్తబడును" (3:18) అని చెప్పెను. మనమేమై ఉన్నామో అలా జీవిస్తాము, మరియు మనం ఎలా జీవిస్తామో అలా విత్తుతాము.

ప్రతియొక్కరు మేధావివలె సమాచార జ్ఞానమును కలిగియుండకపోవచ్చును. కానీ యాకోబు వివరించిన జ్ఞానాన్ని ప్రతియొక్కరు కలిగియుండవచ్చును. యివన్నీ దేవుడు అనుగ్రహించు వరములు – ఆ వరములు అడిగిన వారికి లభించును.